# అంతార్జాతీయ రంగస్థల సంస్థ

## ప్రదర్శనా కళల ప్రపంచ సంస్థ

## ప్రపంచ రంగస్థల దినోత్సవం 2025 సందేశం – 27 మార్చ్

**సందేశ రచయిత: థియోడరో టెర్జోపౌలోస్, గ్రీస్**

**రంగస్థల దర్శకుడు, విద్యావేత్త, రచయిత, అటిస్ రంగస్థల సంస్థ స్థాపకుడు, కళాత్మక దర్శకుడు, రంగస్థల ఒలింపిక్స్ ప్రేరణుడు, రంగస్థల ఒలింపిక్స్ అంతర్జాతీయ కమిటీ అధ్యక్షుడు.**

**తెలుగు (అనువాదం)**

---

## ప్రపంచ రంగస్థల దినోత్సవ సందేశం 2025 - థియోడరోస్ టెర్జోపౌలో

హీన స్థితిలో ప్రజలు ఉన్న ప్రపంచంలో, కాల్పనిక అనుకరణ చెరలలో బంధించి, వారిని అణచివేస్తున్న ఊపిరి ఆడనివ్వని గోప్యత గురించి మన కాలాలు బయటకు పంపుతున్న అత్యవసర సంకేతాల పిలుపును రంగస్థలం వినగలదా? యాంత్రిక ఉనికి ఉన్న ప్రపంచంలో నిరంకుశత్వ వ్యవస్థ లో నియంత్రణ, అణచివేత జీవితం అనే పరిధి మొత్తం వ్యాపించి ఉన్నాయా?

రంగస్థలం పర్యావరణ విధ్వంసం, భూతాపం, విస్తారంగా ఉన్న జీవ వైవిధ్య నష్టం, సముద్ర కాలుష్యం, కరుగుతున్న మంచు గడ్డలు, పెరిగిపోయిన అడవి మంటలు, తీవ్రమైన వాతావరణ సంఘటనల గురించి పట్టించుకుంటుందా? రంగస్థలం మన ప్రకృతి వ్యవస్థ లో ముఖ్య భాగంగా అవుతుందా?రంగస్థలం ఎన్నో సంవత్సరాలుగా ఉపగ్రహం మీద మానవుని ప్రభావాన్ని గమనిస్తోంది కానీ, ఆ సమస్యను పరిష్కరించటానికి  దానికి కష్టంగా భావిస్తోంది.

ఎక్కడ రాజకీయ, ఆర్థిక అవసరాలు, ప్రసార సంబంధాలు, అభిప్రాయ సేకరణ సంస్థల వలన మోసపోతున్న పౌరుడు, 21వ శతాబ్దంలో యథావిధిగా రూపాంతరం చెందిన మానవుని పరిస్థితి గురించి రంగస్థలం ఆందోళన చెందుతోందా? ఎక్కడ సామాజిక మాధ్యమం, చాలా వరకు వాళ్ళు దానికి అవకాశం కల్పించినా, అది సమాచారానికి పెద్ద సాకు అవుతుంది ఎందుకంటే, వాళ్ళు ఇతరుల నుంచి అవసరమైన సురక్షిత దూరాన్ని కల్పిస్తారు కదా? ఇతర, వైవిధ్య, అపరిచిత వ్యక్తి గురించి ఒక నిర్దిష్ట భయం అనే భావం మన ఆలోచనలను, చేతలను అధిగమిస్తాయి.

ఒకేసారి విభేదాలను పరిగణిస్తూ రక్తపు ప్రవాహపు గాయాన్ని పరిగణించకుండా రంగస్థలం ఒక కార్యశాల గా ఉండగలదా?

పారుతున్న రక్తపు గాయం మనల్ని అవాస్తవాన్ని పునర్నిర్మించటానికి ఆహ్వానిస్తుంది. హీనర్ ముల్లర్ మాటల్లో " అవాస్తవం ఒక సమూహం, ఒక యంత్రం దేనికి ఎప్పుడూ కొత్త, వివిధ రకాల యంత్రాలను కలపవచ్చు. పెరుగుతున్న వేగం సాంస్కృతిక రంగం విస్ఫోటనం అయ్యే వరకు అది శక్తిని అందిస్తుంది." నేను అనాగరికత రంగాన్ని కలుపుతాను.

రంగస్థల వెలుగులు సామాజిక అచేతనం మీద పడతాయా, పొరపాటుగా తన మీద తప్పును పడకుండా ఆపుతాయా?

ఖచ్చితమైన సమాధానాలు దొరకని ప్రశ్నలు ఎందుకంటే రంగస్థలం ఉనికిలో ఉంటుంది, సమాధానం చెప్పలేని ప్రశ్నలకు ధన్యవాదాలు తెలుపుతుంది.

డయోనైసస్ చేత సంధించిన ప్రశ్నలు, తన జన్మ స్థలం మీదుగా వెళ్తూ, ప్రాచీన రంగస్థల సమూహం, మళ్ళీ వెడల్పైన యుద్ధ ప్రదేశాల ద్వారా తన నిశ్శబ్దపు కవాతు సాగిస్తూ ఉన్న, ఈ రోజు, ప్రపంచ రంగస్థల దినోత్సవం.

డయోనైసస్ కళ్ళలోకి మనం ఒక్కసారి చూద్దాము, రంగస్థలం, పూర్వ చరిత్ర గల పారవశ్యపు దేవుడు  ఎవరు గతం, వర్తమానం, భవిష్యత్తును మిళితం చేసి, రెండు పుట్టుకలు ఉన్న బిడ్డ, జ్యూస్, సెమెలే వలన, వ్యక్తపరిచిన స్పష్టత గల వ్యక్తిత్వాలు, మహిళ, పురుషుడు, కోపం, దయ,దైవత్వం, జంతువు, వెర్రితనం, ఆలోచన అంచున క్రమ పద్ధతి, అర్థం కాని స్థితి, ఒక శ్రమ జీవి సరిహద్దు మీద జీవితం, మరణం మధ్య లాంటి అంశాలు వ్యక్తపరిచారు.డయోనైసస్ ఒక ప్రాధమిక తాత్విక ప్రశ్న సంధించారు " అది అంతా దేని గురించి?" ఒక ప్రశ్న సృష్టికర్తను మరింత లోతైన విచారణ వైపుగా , చరిత్ర మూలం, అస్పష్టమైన మానవుడి బహుళ రూపాల వైపుగా నడిపిస్తుంది.

మనకు జ్ఞాపకశక్తిని పెంపొందించే ఉద్దేశ్యంగా నూతన నైతిక రాజకీయ బాధ్యత  మధ్య యుగాల్లో బహుళరూప నియంతృత్వం నుంచి ఉద్భవించటానికి మనకి కొత్తగా విశదీకరించగలిగే మార్గాలు అవసరం.

**-థియోడరోస్ టెర్జోపౌలో**

**గ్రీక్ మూలం నుండి అనువాదం: యియోలా క్లిటౌ/ ఐ. టి. ఐ. సిప్రస్ కేంద్రం**

**తెలుగు అనువాదం: డా. పి.వి.రాధిక, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.**

-